పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తా


పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి

మన్సూరాబాద్: పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తానని ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని పలుమార్లు కోరినా స్పందించడం లేదన్నారు. విద్యా, వైద్యంపై దృష్టి సారించాలని కౌన్సిల్ సమావేశంలో పలుమార్లు విజ్ఞప్తి చేయటం జరిగిందన్నారు. గత ప్రభుత్వం మన ఊరు.. మన బడి కార్యక్రమం కింద బడ్జెట్‌లో రూ.3 వేల కోట్లు కేటాయించి, విడుదల చేసింది మాత్రం రూ.900 కోట్లే అన్నారు. గత మూడేళ్లుగా సీడీఎఫ్ నిధులను ప్రభుత్వాలు విడుదల చేయటం లేదని, సీఎం రేవంత్‌రెడ్డి త్వరలోనే నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారని, నిధులు విడుదలైన వెంటనే పాఠశాల్లో మౌలిక సదుపాయాలకు నిధులను కేటాయిస్తానని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు పాఠశాలలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

ఘనంగా సీనియర్ సిటిజన్స్ దినోత్సవం


మాట్లాడుతున్న సామా తేజవంత్, జ్ఞానకుమార్

నాగోలు: వృద్ధాప్యంలో సీనియర్ సిటిజన్స్ సంరక్షణకు ప్రభుత్వం సీనియర్ సిటిజన్స్ యాక్ట్ తీసుకురావడంతో ఎంతగానో అండగా ఉంటుందని న్యూనాగోలు సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొమ్రాజు జ్ఞానకుమార్ అన్నారు. బుధవారం సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ సీనియర్ సిటిజన్స్ దినోత్సవంలో జ్ఞానకుమార్ మాట్లాడారు.. వృద్ధులంతా రోజూ ఓ చోట కలుసుకొని మానసిక ఉల్లాసాన్ని పొందటం కోసం డే కేర్ సెంటర్లను కూడా ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటు చేశారన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖాధికారి సామా తేజవంత్ మాట్లాడుతూ.. న్యూ నాగోల్ సీనియర్ సిటిజన్స్ ప్రతి నెలా ఏదో ఒక సామాజిక, సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలను నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారి భాస్కర్ రెడ్డి, ఫోరమ్ ఉపాధ్యక్షులు సంజీవరాణి, లలిత కుమారి, మాజీ సైనికులు రామకృష్ణ, యశ్వంత్ రావు, సీతారామరాజు, తిమ్మారెడ్డి, మూర్తి, నాగభూషణం, పురుషోత్తం పాల్గొన్నారు.

పేదల ఇళ్లను కూల్చడం తగదు


బాధితులతో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మలక్‌పేట: మలక్‌పేట నియోజకవర్గ పరిధిలోని మూసీ పరీవాహక ప్రాంతాల్లో బుధవారం సీపీఎం నాయకులు పర్యటించారు. పేదల ఇళ్లను తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ బస్తీలలో పాదయాత్ర చేశారు. మూసారంబాగ్ డివిజన్ శాలివాహననగర్, ఓల్డ్‌మలక్‌పేట శంకర్ నగర్‌లో బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డీజీ నర్సింహ్మారావు, ఎండీ అబ్బాస్ మాట్లాడుతూ.. గత 50 ఏళ్లుగా నివాసముంటున్న పేదల జోలికి ఏ ప్రభుత్వం రాలేదని, ఇప్పుడే అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి సమస్యలు పరిష్కరించకుండా వారి ఇళ్లను ఖాళీ చేయించడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో బాలునాయక్, శ్రవణ్‌కుమార్, కిషన్, జంగయ్య, స్వరూప, కోటయ్య, లక్ష్మమ్మ, మీనా ఉన్నారు.

యువకుడి అదృశ్యం


ఆకాష్

నాగోలు: మానసిక స్థితి సరిగా లేని ఓ యువకుడు అదృశ్యమైన ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసు కుంది. హస్తినాపుర ం, ఓంకార్‌నగర్, ఏపీఎస్‌ఈబీ కాలనీ కి చెందిన ఆకాష్ (31)కు మానసిక స్థితి సరిగా లేకపోవడంతో చికిత్స తీసుకుంటున్నాడు. ఈ నెల1న ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లి రాత్రైనా రాలేదు. బంధువులతో ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో తండ్రి శ్రీకాంత్ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.


జీహెచ్‌ఎంసీ కార్మికులతో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, ఏఎంహెచ్‌ఓ అనురాధ


మలక్‌పేట సెయింట్ జేవియర్స్ హైస్కూల్లో..

తీరొక్క పూలు తెచ్చి.. బతుకమ్మను పేర్చి

ఎల్‌బీగన్, మలక్‌పేట నియోజకవర్గాలో బతుకమ్మ సంబరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మహిళలు, యువతులు రంగురంగుల పువ్వులతో అందంగా బతుకమ్మను పేర్చి ఆడిపాడి సందడి చేశారు. ప్రభుత్వ, కార్యాలయాలు, వివిధ పాఠశాలల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మహిళ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలతో హోరెత్తించారు.

–ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం


శ్రీసరస్వతీ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలో చిన్నారులు


బతుకమ్మలతో చిన్నారులతో ఉపాధ్యాయులు


అల్కాపురిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


ఎల్‌బీ నగర్‌లోని లలితానగర్‌లో..


మన్సూరాబాద్ శ్రీలక్ష్మీకాలనీలో..


చంపాపేటలో బతుకమ్మ ఉత్సవాలు


బీఎన్‌రెడ్డినగర్ ఎస్కేడినగర్‌లోని గ్రౌండ్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


హస్తినాపురంలోని బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


బీఎన్‌రెడ్డినగర్‌లో..


మన్సూరాబాద్ పెద్దచెరువులోని నిమజ్జన కొలను వద్ద బతుకమ్మ ఉత్సవాలు

చిరు వ్యాపారులకు న్యాయం చేస్తాం


చిరు వ్యాపారులతో మాట్లాడుతున్న మధుయాష్కీగౌడ్

వనస్థలిపురం: వనస్థలిపురం రైతుబజారు కూడలిలోని చిరు వ్యాపారులు పూలు, పండ్లు విక్రయించుకునేలా అధికారులతో మాట్లాడి తగిన ఏర్పాట్లు చేస్తామని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ అన్నారు. వనస్థలిపురం రైతుబజారు వద్ద తోపుడు బండ్లు, దుకాణాలు తొలగించిన నేపథ్యంలో చిరు వ్యాపారుల వినతి మేరకు మంగళవారం రాత్రి ఆయన రైతు బజారు ప్రాంతాన్ని సందర్శించి వ్యాపారులతో మాట్లాడారు. ఆయన వెంట నరసింహాయాదవ్, స్వర్ణమాధవి, సామ మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

సందడిగా ఫ్రెషర్స్ డే


పోటీలలో గెలుపొందిన విద్యార్థులతో స్వాతి

మలక్‌పేట: దిల్‌సుఖ్‌నగర్ నోబుల్ డిగ్రీ కాలేజ్‌లో ఫ్రెషర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా యూనివర్సిటీ భాషాశాస్త్ర విభాగాధిపతి సీ.ఎస్. స్వాతి, నోబుల్ విద్యా సంస్థల చైర్మన్ రెడ్డి రాజేశ్వర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. సమాజానికి ఉపయోగపడేలా ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పార్థసారథి విట్టల్, కామర్స్ హెచ్‌ఓడీ శారత జ్యోత్స్న , అధ్యాపకులు ప్రమోద్, పులకేశి, ఇన్‌చార్జి వెంకటేష్, అరవింద్, సంధ్య పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి

లింగోజిగూడ: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి కోరారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందిన ఎల్‌బీనగర్‌కు చెందిన శ్రీనివాస్‌కు మంజూరైన రూ.60 వేల చెక్కును బుధవారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌గౌడ్, ఆర్మీ శ్రీధర్, ప్రవీణ్‌రెడ్డి, రోహిత్‌రెడ్డి, పాల్గొన్నారు.

మహాత్ముడికి ఘన నివాళి

మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని గాంధీ విగ్రహాలు, చిత్రపటాలు ఏర్పాటు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. స్వాతంత్య్ర సముపార్జనలో ఎనలేని పోరాటం చేసి భారత జాతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన యోధుడు బాపూజీ అని అన్నారు.

–ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం


మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్


వాసవి ఆధ్యాత్మిక కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న రాజశేఖర్‌రెడ్డి


గాంధీ చిత్రపటానికి నివాళి అర్పించిన గంట్ల కృష్ణ, బాలకృష్ణయాదవ్


ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామచంద్రరావును సన్మానిస్తున్న భూదానం సుబ్బారావు


గాంధీకి నివాళి అర్పించిన సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, లక్ష్మణ్ ఠాకూర్


ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్


బాపూజీ బొమ్మను నోటితో గీస్తున్న నాగార్జునపు రాము


చిత్రలేవుట్ కాలనీలో..


చంపాపేట చౌరస్తాలో..


నివాళులర్పిస్తున్న మొద్దు లచ్చిరెడ్డి


కర్మన్‌ఘాట్ పాత బస్తీ చౌరస్తాలో..


గడ్డిఅన్నారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..


నాగోలు చౌరస్తాలో..

వయో వృద్ధులకు సన్మానం


వృద్ధులను సన్మానిస్తున్న కార్పొరేటర్

లింగోజిగూడ: ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని బుధవారం హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీ సినియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ కోర్టు ప్రిన్సిపల్ జడ్జి సల్మాన్ ఫాతిమ, కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ నాగరాజ్‌గౌడ్ పాల్గొని వయోవృద్ధులను సన్మానించారు. నర్సయ్య, కైలసనాథ్ సంఘీ అశోక్, హరినాథ్‌బాబు, అచ్చయ నాయడు, రవీందర్‌రెడ్డి, నరహరి, ఉషా పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

నాగోలు: అందరూ ఆర్యోగం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ సూచించారు. బుధవారం కొత్తపేట డివిజన్ పరిధిలోని ఎస్‌ఆర్‌ఎల్ కాలనీలోని తెలంగాణ పార్క్‌లో మాక్ లెన్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్, నాయకులు మంచి రాజేష్, జంగారెడ్డి, రాకేష్ యాదవ్, శ్రవణ్, రైక శ్రీనివాస్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

మన్సూరాబాద్: బీజేపీ మన్సూరాబాద్ డివిజన్ మాజీ అధ్యక్షుడు వనం కోటయ్య వర్ధంతి సందర్భంగా డివిజన్ పరిధి కాస్మోపాలిటన్ కాలనీలో వనం సంతోష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో పాటు పలువురు యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రుద్ర లక్ష్మీనర్సింహా, గంజి సత్తయ్య, శ్రీనివాసరావు, జగదీష్‌యాదవ్, జ్ఞానేశ్వర్, జైహింద్ పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య


జానకిరామ్ (ఫైల్)

నాగోలు: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బండ్లగూడ కృషినగర్‌లో అద్దె ఇంట్లో జానకిరామ్(40), అతడి భార్య సుజాత ఉంటున్నారు. జానకిరామ్ ఫ్లిప్ కార్ట్‌లో డెలివరీ బాయ్ పనిచేస్తున్నాడు. కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. మంగళవారం భార్య సుజాత కాచిగూడలోని అత్తమ్మ వారి ఇంటికి పెద్దలకు బియ్యం ఇచ్చేందుకు వెళ్లింది. మంగళవారం రాత్రి జానకిరామ్ భార్యకు వీడియో కాల్ చేసి చనిపోతున్నాని చెప్పడంతో సుజాత ఇంటి యజమాని సుమంత్‌కు ఫోన్ చేసి వెళ్లి చూడాలని కోరింది. సుమంత్ పైఅంతస్తుకు వెళ్లి చూడగా అప్పటికే జానకిరామ్ చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

మూసీ బాధితులకు అండగా ఉంటా


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చైతన్యపురి: మూసీ బాధితులకు అండగా ఉంటానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం చైతన్యపురి, కొత్తపేట డివిజన్ల మూసీ నివాసితులతో క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ ఒక్క ఇంటిని ముట్టుకోనివ్వమన్నారు. 2020లో తాను ఎమ్మార్డీసీఎల్ చైర్మన్‌గా ఉన్నప్పుడు మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రారంభించామని, మూసీ బెడ్‌పై కొన్ని వేల కోట్ల రూపాయాలతో 32 ఎస్టీపీ ప్లాంట్లను ఏర్పాటు చేశామన్నారు. 50 మీటర్ల బఫర్ జోన్‌గా నిర్ణయిస్తే చాలామంది ఇళ్లు కోల్పోయే ప్రమాదం ఉందని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు చెబితే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారని గుర్తుచేశారు. ప్రజలతో చెలగాటం ఆడితే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం విఠల్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, మహేష్‌యాదవ్, లింగాల రాహుల్‌గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, త్రివేది పాల్గొన్నారు.

వార్షికోత్సవ బ్రోచర్ విడుదల



వనస్థలిపురం: వనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌లోని కనకదుర్గ దేవాలయం 16వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి తెలిపారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో వార్షికోత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను పాలకవర్గ సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ.. వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, గురువారం నుంచి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పద్మారెడ్డి, యుగంధర్ రెడ్డి, కృష్ణారెడ్డి, జగదీశ్వర్, చిలుకా మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

సన్మానం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ చిత్రలేవుట్ కాలనీకి చెందిన, ప్రముఖ సంఘ సేవకులు ఎస్ఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామచంద్రారావును గాంధీ జయంతి సందర్భంగా నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో ప్రముఖ గాంధేయవాది, గాంధీ స్మారక నిధి రాష్ట్ర అధ్యక్షుడు భూదాన ఉద్యమ నాయకులు భూదానం సుబ్బారావు సన్మానించి గాంధీ జీవిత చరిత్ర పుస్తకాలను బహూకరించారు. వివేకానంద వెల్ఫేర్ అధ్యక్షులు రామకృష్ణ, ఫిజిక్స్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

